# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



సంపుటి : 01 | సంచిక : 236 | వరంగల్ | మంగళవారం, 16 జూన్ 2026 | పేజీలు : 02






## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రాథమిక లక్ష్యం

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ, పాలకుర్తి వాణి:** సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోంతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వినతిపత్రాలను స్వీకరించారు. జిల్లాలోని మారుమూల ప్రాంతాల నుంచి తమ సమస్యలను విన్నవించుకోవడానికి వచ్చే ప్రజల పట్ల అధికారులు సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రాథమిక లక్ష్యం అని స్పష్టం చేశారు. అందిన ప్రతి దరఖాస్తును అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, సంబంధిత శాఖల ద్వారా సత్వరమే పరిష్కార మార్గాలను చూపాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను వర్గీకరించి, వాటిని పరిష్కరించేందుకు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మొత్తం 532 దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. జెడ్పీ సీఈవో రంగా రావు, గృహ నిర్మాణ శాఖ పీడీ మాత్రు నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## స్థలం లేనివారికీ ఇందిరమ్మ మంజూరు

### సీఎం రేవంత్ రెడ్డి

పాలకుర్తి వాణి, హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి మంచి స్పందన వస్తోందని, ఇప్పటివరకు ఇళ్లకోసం దాదాపు 77 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నట్లు సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తొలి విడత ఎల్ - 1లో సొంత స్థలం ఉండి ఇళ్లు లేని 23 లక్షల మందిని ప్రభుత్వం ఎంపిక చేసి వారి కోసం రూ.6,500 కోట్లు కేటాయించిందని చెప్పారు. ప్రస్తుతం రెండో విడత మంజూరు చేయనున్నట్లు అయన తెలిపారు. ఇకమీదట స్థలం లేని నిరుపేదలకు ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు కట్టించాలని భావిస్తుందన్నారు. కాగా, తొలి విడతలో పూర్తైన ఇళ్లు ఆమోదయోగ్యంగా ఉండటంతో, ప్రజల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై మరింత ఆసక్తి పెరిగిందని సిఎం అన్నారు.



## అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలి

**జనగామ, పాలకుర్తి వాణి :** పర్యావరణ పరిరక్షణ, హరితహారం విస్తరణ, విద్యార్థుల్లో ప్రకృతి పట్ల బాధ్యతను పెంపొందించే లక్ష్యంతో తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ (NGC) మరియు జిల్లా విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న “ఏక్ పెడ్ మా కే నామ్ (అమ్మ పేరుతో మొక్కను నాటడం) - Sowing to Growing 2026” జాతీయ విద్యార్థి పర్యావరణ పోటీ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి సందీప్ కుమార్ ఝా జిల్లా హరిత దళ సమన్వయ కర్త గౌసియా బేగం తో కలిసి ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి తన తల్లి పేరుతో ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. “ఏక్ పెడ్ మా కే నామ్” కార్యక్రమం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు ప్రకృతి పట్ల ప్రేమ, బాధ్యతాభావం పెరుగుతుందని తెలిపారు.

**వారం లోగా వన మహోత్సవం పూర్తి చేయాలి**

సోమవారం సమీక్రుత కలెక్టరెట్ లోని మెయిన్ కాన్ఫెరెన్స్ హల్ లో ఉపాధి హామీ, ఇందిరమ్మ ఇళ్ల వెరిఫికేషన్ తదితర అంశాల మీద ఎంపీడీఓ, ఎంపీవో లతో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా రివ్యూ చేసారు. కలెక్టర్ మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరం కంటే ఈసారి ఉపాధి కల్పనలో, కూలీల నివేదికలో పురోగతి బాగుందన్నారు. ఉపాధి హామీ కూలీలకు పని కల్పించడంలో ఈరోజు రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానంలో ఉన్నామని, ఇలాగే నిలబెట్టుకోవాలని, ఉపాధి హామీ కూలీలకి పని కల్పిస్తూ వేతనాలను సకాలంలో చెల్లించాలన్నారు. వీధి లైట్ లు సకాలంలో ఆన్, ఆఫ్ అయ్యేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ రంగారావు, విద్యుత్ శాఖ ఎస్ఈ సంపత్ రెడ్డి, ఇంచార్జి డీపీవో వెంకట్ రెడ్డి, అన్ని మండలాల ఎంపిడిఓలు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి వాణి, హైదరాబాద్ : హైదరాబాద్‌లో తెలంగాణ ప్రభుత్వం విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రభుత్వ పాఠశాలల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పొన్నం ప్రభాకర్ తో కలిసి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉదయం అల్పాహారం పాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించడం రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. అల్పాహారం మరియు పాలు పంపిణీ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పోషకాహార లోపాలను తగ్గించడంతో పాటు, పాఠశాలలకు హాజరు శాతాన్ని పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఆమె అన్నారు. విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

■ **అదనపు కలెక్టర్‌కు**

**'టీఎస్‌జేయూ' వినతిపత్రం**




పాలకుర్తి వాణి, కరీంనగర్ : జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణం, హెల్త్ కార్డుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్‌జేయూ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి వారు వినతిపత్రం సమర్పించారు. నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్లో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీ.అనిల్ కుమార్, జిల్లా అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ అహర్నిశలు శ్రమిస్తున్న జర్నలిస్టుల సంక్షేమం నిర్లక్ష్యానికి గురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో గతంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేసినప్పటికీ, ఇప్పటి వరకు ఎన్‌ఓసీలు మంజూరు చేయలేదని తెలిపారు. వెంటనే ఎన్‌ఓసీలు జారీ చేసి, ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అలాగే జర్నలిస్టుల హెల్త్ కార్డులు అన్ని ప్రైవేట్ ఆస్పత్రుల్లో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీఎస్‌జేయూ మంచిర్యాల జిల్లా కార్యదర్శి అరుణ్ కుమార్, రాష్ట్ర నాయకులు సంపత్, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగె సురేష్, కోశాధికారి సూదుల వెంకటరమణ, ఉపాధ్యక్షుడు పడకంటి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ భాస్కర్, జాయింట్ సెక్రటరీలు సతీష్, ఆవుల శ్రీనివాస్, ఈసీ సభ్యుడు చింతం వెంకటేష్, యూనియన్ సభ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

**నూతన కార్యవర్గ ఎన్నిక :**
ఇటీవల నిర్వహించిన టీఎస్‌జేయూ జిల్లా కమిటీ నూతన కార్యవర్గాన్ని ఈ సందర్భంగా వెల్లడించారు. జిల్లా అధ్యక్షుడిగా వేల్పుల శ్రీనివాస్ పటేల్, ప్రధాన కార్యదర్శిగా బొడిగె సురేష్, కోశాధికారిగా సూదుల వెంకటరమణ, ఉపాధ్యక్షుడిగా పడకంటి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా భాస్కర్, జాయింట్ సెక్రటరీలుగా సతీష్, ఆవుల శ్రీనివాస్, ఈసీ సభ్యుడిగా చింతం వెంకటేష్ ఎన్నికైనట్లు ప్రకటించారు.




# ప్రభుత్వ పాఠశాల లో మౌలిక వసతులు

**తహసీల్దార్ సూత్రం సరస్వతి**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు, సకల సౌకర్యాలు ఉన్నాయని, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని తహసీల్దార్ సూత్రం సరస్వతి అన్నారు. జూన్ 15 న నూతన విద్యా సంవత్సరం ప్రారంభోత్సవం సందర్భంగా పాలకుర్తి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆహ్వాన కార్యక్రమం , నూతన LPG గ్యాస్ కనెక్షన్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవం వేడుకలకు తహసిల్దార్ సూత్రం సరస్వతి , MEO పోతుగంటి నర్సయ్య , గ్రామ సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్ , పాఠశాల AAPC చైర్మన్ దేశ బోయిన శ్రీలత గారి చేతుల మీదుగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు.ఈ సంవత్సరం 10వ తరగతిలో మండల టాపర్ దేశబోయినమానస (MPPS పాలకుర్తి పాఠశాల పూర్వ విద్యార్థి) ని సన్మానించారు. తాసిల్దార్ సూత్రం సరస్వతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో వున్న మౌలిక సదుపాయాలు అందరూ వినియోగించుకోవాలని తెలిపారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో జాయిన్ చేయాలని కోరారు.



## బీఆర్ఎస్ నాయకులు ధన్యవాదాలు

**జీసీసీ మాజీ చైర్మన్**

**గాంధీ నాయక్ ధరవత్**

**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపు మేరకు బీఆర్ఎస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ SIR సభ్యత్వ నమోదు శిక్షణ తరగతుల కార్యక్రమం దేవరుప్పుల మండలంలోని కోలుకొండగ్రామంలో విజయవంతంగా ముగిసింది. పార్టీ ముఖ్య నాయకులకు నియోజకవర్గంలోని ఆరు మండలాల కోర్డినేటర్ లకు 294 ల బూత్ కన్వీనర్ లకు. కో కన్వీనర్లకు గ్రామాల అధ్యక్ష కార్యదర్శులకు పేరు పేరున శిక్షణ తరగతుల కొరకు ఏర్పాటు చేసిన సభను విజయవంతం చేసిన బీ ఆర్ ఎస్ శ్రేణులకు జీసీసీ మాజీ చైర్మన్ అభిమాన్ గాంధీ నాయక దారావత్ కృతజ్ఞతలు తెలిపారు.

# నాణ్యమైన విద్యకు ప్రభుత్వ బడులే వేదిక

**గ్రామ సర్పంచ్ పోశాల వెంకన్న**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ప్రభుత్వ పాఠశాలకే పిల్లల్ని పంపించాలి అంటూ పాలకుర్తి మండలం మల్లంపల్లి గ్రామంలో విద్యార్థులు సాధించిన మార్కులతో కూడిన వాల్ పోస్టర్ ను సర్పంచ్ పోశాల వెంకన్న ఆవిష్కరించారు. ప్రైమరీ అండ్ హై స్కూల్ రెండు పాఠశాలల హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామపంచాయతీ కార్యదర్శి రాజు, జిపిఓ రాజయ్య, పాల్గొన్నారు.సర్పంచ్ పోశాల వెంకన్న మాట్లాడుతూ* ప్రభుత్వ పాఠశాలలకే పిల్లలను ఎందుకు పంపించాలి? నాణ్యమైన విద్యకు ప్రభుత్వ బడులే వేదిక నేటి సమాజంలో విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు అధికంగా ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న పాఠశాలలు కూడా నాణ్యమైన విద్యను అందించడంలో ముందంజలో ఉన్నాయని అన్నారు. అర్హత కలిగిన ఉపాధ్యాయులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ విద్య, ఇంగ్లీష్ మాధ్యమ బోధన వంటి అనేక సౌకర్యాలను ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడుతోందని చెప్పారు. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నైతిక విలువలు, సామాజిక బాధ్యత వంటి అంశాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారని ఆయన అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ప్రభుత్వ పాఠశాలలు వరంగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు చెల్లించాల్సి వస్తుండగా, ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని అన్నారు. అనేక మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, వైద్యులు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు ప్రభుత్వ పాఠశాలల నుంచే చదివి ఉన్నత స్థాయికి చేరుకున్నారు. అందువల్ల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం ఉంచి తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని సూచించారు.




## ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే

# పన్నుల మినహాయింపు



**పాలకుర్తి వాణి, స్టేషన్ ఘనపూర్ :** ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు రాఘవపురం గ్రామపంచాయతీ వారు ఇంటి పన్ను, నల్ల బిల్లు మినహాయింపు చేశారు. ఈ సందర్భంగా రాఘవాపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ మెరుగు క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వబడిలో చేరిన విద్యార్థుల తల్లిదండ్రులకు నల్ల బిల్లు, ఇంటి పన్ను మినహాయింపు జరుగుతుందని అన్నారు. ఈ గొప్ప చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సర్పంచ్ కి ధన్యవాదాలు తెలిపారు.

## రేపటి నుండి గాంధీ భవన్‌లో

# మంత్రులతో ముఖాముఖీ



**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** ప్రజాప్రతినిధులు నేరుగా ప్రజలను కలిసి వారి నుంచి వినతిపత్రాలను స్వీకరించి సమస్యలను అక్కడిక్కడే పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిన 'మంత్రులతో ముఖాముఖి' కార్యక్రమం మళ్లీ ప్రారంభం కాబోతోంది.ఈనెల 17న గాంధీ భవన్లో పునఃప్రారంభం కాబోతోంది. గతంలో ప్రతి బుధవారం గాంధీభవన్లో ప్రజలతో ఒక మంత్రి ముఖాముఖి కలిసేవారు. అక్కడ ప్రజల నుంచి వినతులు స్వీకరించేవారు. ఈ క్రమంలో రేపటి నుంచి ఈ కార్యక్రమం నిర్వహించాలని పీసీసీ నిర్ణయించింది. వచ్చే బుధవారం మంత్రి అజారుద్దీన్ ముఖాముఖీలో పాల్గొని ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించనున్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341